


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి

- వైసీపీ ఎమ్మెల్యేలపై టీడీపీ నేత బుద్దా ఫైర్

6

## ఆంధ్ర రాష్ట్రం..

# అమరజీవి త్యాగఫలం!




- ఆత్మార్పణ స్ఫూర్తితో సుపరిపాలన
- పొట్టి శ్రీరాములు పేరుతో తెలుగు వర్సిటీ
- 125వ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తాం
- అమరజీవి పుట్టిన ఊరితో పాటు అమరావతిలో స్మారకం
- అత్యుత్తమ పరిపాలన మా అభిమతం
- సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర సంక్షేమం, అభివృద్ధి
- పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆత్మార్పణం పుస్తకం ఆవిష్కరించిన సీఎం

2



అమరజీవి పొట్టి శ్రీరాములు..

## ఆంధ్రజాతికే మణిదీపం

- కులానికి పరిమితం చేయొద్దు
- జాతి ఉనికి కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు
- ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధే ఆయనకు నిజమైన నివాళి
- ఆత్మార్పణ దినం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

3



పొట్టి శ్రీరాములు, సర్దార్ పటేల్ వర్ధంతి..

3

## మంత్రి లోకేష్ నివాళి







## సంగీత ప్రపంచానికి తీరని లోటు

జాకీర్ హుస్సేన్ మృతికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సంతాపం

3

## అమరజీవి ఆశయాలే స్ఫూర్తి



- మానవతావాది పొట్టి శ్రీరాములు
- ఆయన త్యాగఫలమే భాషా ప్రయుక్త రాష్ట్రాలు
- స్వాతంత్ర్య సమరంలో సైతం చురుకైన పాత్ర
- ఆత్మార్పణ దినం కార్యక్రమంలో మంత్రి పార్థసారథి

- వివరాలు 4లో..



## బీసీ హాస్టళ్లలో సీసీ కెమెరాలు

- విద్యార్థులకు భద్రతతో కూడిన విద్య
- 26 జిల్లాల్లోనూ బీసీ భవన్‌ల నిర్మాణం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి
- తిరుపతి బీసీ బాలికల హాస్టల్ సందర్శన
- అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళి

4

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో

## చేనేతకు పూర్వ వైభవం

- కార్మికుల ఆర్థిక స్థితి మెరుగుపరిచేందుకు ప్రాధాన్యత
- మార్కెట్ నెట్‌వర్క్ విస్తరణ, చేనేత ఉత్పత్తులకు న్యాయమైన ధర నిర్ధారణ
- కార్మికుల ఆరోగ్య, విద్య అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ
- కేంద్ర చేనేత, జౌళి శాఖల మంత్రి గిరిరాజ్ సింగ్
- మంత్రి సవిత, ఉన్నతాధికారులతో కేంద్ర మంత్రి సమీక్ష

- వివరాలు 6లో..





చైతన్యరథం

- ఆత్మార్పణ స్ఫూర్తితో సుపరిపాలన
- పొట్టి శ్రీరాములు పేరుతో తెలుగు వర్సిటీ
- 125వ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తాం
- అమరజీవి పుట్టిన ఊరితో పాటు అమరావతిలో స్మారకం
- అత్యుత్తమ పరిపాలన మా అభిమతం
- సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర అభివృద్ధి, సంక్షేమం
- పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆత్మార్పణం పుస్తకం ఆవిష్కరించిన సీఎం

## ఆంధ్ర రాష్ట్రం..

# అమరజీవి త్యాగఫలం!




విజయవాడ (చైతన్యరథం): అమరజీవి పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల స్ఫూర్తితో సుపరిపాలన అందిస్తున్నామని.. సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రతిరోజూ ఓ ముఖ్యమైనదే అయినా ఈ రోజుకు ఓ ప్రత్యేకత ఉందని.. తెలుగు ప్రజలు గర్వంగా చెప్పుకునే ఓ వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. చాలాకొద్ది మందే జాతికోసం ఆలోచిస్తారని.. ఇదేకోవలో తెలుగు జాతి కోసం ఆలోచించి, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఉదయం అల్పాహారం చేసి మధ్యాహ్నం భోజనం చేయకపోతేనే తట్టుకోలేం.. అలాంటిది 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి, భయంకర పరిస్థితుల మధ్య సంకల్ప సిద్ధి కోసం ప్రాణ త్యాగం చేసిన ఏకైక నాయకుడు పొట్టి శ్రీరాములు అని, అందుకే ఆయన అమరజీవి అయ్యారన్నారు. ఓ వ్యక్తి త్యాగం భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణమైంది. ఇలాంటి నాయకులను శాశ్వతంగా గుర్తుంచుకోవాల్సిన అవసరముందని భావించి.. ఈ స్ఫూర్తిని రాష్ట్రం మొత్తంమీద వ్యాప్తిచేయాల్సిన బాధ్యత ఉందని మొదటగా చెప్పిన వ్యక్తి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. తెలుగుజాతి కోసం ప్రాణాలర్పించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అయితే దేశాన్ని ఐకమత్యంగా ఉంచేందుకు పోరాడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని సీఎం చంద్రబాబు వివరించారు.

### సామాజిక, మానవతా వాది

తెలుగుజాతి అనేకసార్లు చాలా ఇబ్బందులు పడిందని, ఒకప్పుడు ఏ పనికావాలన్నా మద్రాస్ వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని ఆనాటి పరిస్థితులను సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం మొదటగా గుంటూరులో యువజన నవ్య సాహితీ సమితి ఏర్పడిందని.. ఆ తర్వాత వివిధ రూపాల్లో దాదాపు 50 ఏళ్ల పోరాటం తర్వాత, పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసిన తర్వాత 1953లో తెలుగు రాష్ట్రం వచ్చిందని వివరించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం 1912లో గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాల్లో సంయుక్త సదస్సు ఏర్పాటు చేశారు. నిడదవోలులో పెద్ద సమావేశం పెట్టారు. తెలుగుజాతికి ఒక రాష్ట్రం కావాలని గట్టిగా అడిగారు. 1913లో బాపట్లలో ఆంధ్ర మహాసభ పెట్టి నినదించారు. పట్టాభి సీతారామయ్య ఒక మాట అన్నారు.. మనకు తమిళ మంత్రులు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చేలోపే బ్రిటిష్‌వారే స్వాతంత్ర్యం ఇస్తారని. చివరికి అదే జరిగింది. స్వాతంత్ర్యానంతరం 1948, మార్చిలో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విశాఖకు రాగా ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం నిరసన వ్యక్తంచేస్తే.. అదే ఏడాది జూన్ 17న ధార్ కమిషన్ వేశారు. ఆ తర్వాత ప్రత్యేక రాష్ట్రం అవసరం లేదని ఆ కమిషన్ నివేదిక ఇచ్చింది. ఇలా రకరకాల సమస్యలు ఎదురయ్యాయి. చివరికి పొట్టి శ్రీరాములు త్యాగం ఫలితంగా తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. ఆయన 1901, మార్చి 16న ఆనాటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని పడమటిపల్లిలో జన్మించారని.. స్వాతంత్ర్యంతో పాటు సామాజిక ఉద్యమాల్లో పాల్గొని, షెడ్యూల్డు కులాల హక్కుల కోసం కూడా పోరాడిన సామాజిక వాది, మానవతా వాది పొట్టి శ్రీరాములు అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### పొట్టి శ్రీరాములు త్యాగంతో..

పొట్టి శ్రీరాములు త్యాగం, కొందరు నాయకుల రాజీనామాలతో ఉద్యమం తీవ్రమై చివరకు 1952, డిసెంబర్ 19న ఆనాటి ప్రధాని నెహ్రూ దిగొచ్చి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇదీ చరిత్ర. ఆ తర్వాత రాజధాని ఏదనే దానిపై గందరగోళం తలెత్తింది. ప్రకాశం పంతులు వంటివారు ఆలోచన చేసి కర్నూలు రాజధానిగా గుంటూరులో హైకోర్టు ఏర్పాటు చేస్తామని చెప్పి శ్రీబాగ్ ఒప్పందం చేసుకున్నారు. ఇలా తాత్కాలికంగా నిర్ణయం తీసుకొని ముందుకెళ్లారు. ఆ తర్వాత 11 జిల్లాలతో రాష్ట్రం ఏర్పాటు బిల్లును 1953, ఆగస్టు 10న పార్లమెంటు ఆమోదించింది. తర్వాత 13 జిల్లాలు అయ్యాయి. 1953, అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా పాలన ప్రారంభమైంది. 1956, ఫిబ్రవరి 1న ఆనాటి ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి అసెంబ్లీలో విశాలాంధ్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 1956, నవంబర్ 1న హైదారాబాద్ రాష్ట్రంతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి.. మొదటి ముఖ్యమంత్రిగా నీలం సంజీవరెడ్డి ప్రమాణం చేశారు. తర్వాతి కాలంలో 1969లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, ఆపై ఇక్కడ జై ఆంధ్రా ఉద్యమం జరగడం.. ఇలా అనేక ఉద్యమాలు జరిగాయి. తెలుగువారంతా ఒకటే అని ఎన్టీ రామారావు గట్టిగా నినదించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే తొలిసారిగా తెలుగువారందరినీ గుర్తుంచుకునేలా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై మహనీయుల విగ్రహాలు పెట్టారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుంటూ ఆయన పేరుతో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తాను అధికారంలో ఉన్నప్పుడే నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు జిల్లాగా నామకరణం చేశామని సీఎం వివరించారు.

### మహనీయుల పోరాట స్ఫూర్తితో ముందుకు

గతంలో నేను అధికారంలో ఉన్నప్పుడు.. పొట్టి శ్రీరాములు పుట్టిన ఊర్లో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించాం. తాగునీటి వసతితో పాటు, వంతెన నిర్మించి, హైస్కూల్ అభివృద్ధి చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి.. పద్ధతి ప్రకారం తీర్చిదిద్ది ఒక మెమోరియల్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభిస్తే తరువాత వచ్చిన పాలకులు దానిని పక్కన పెట్టారు. త్వరలోనే పొట్టి శ్రీరాములు పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుపెట్టుకావాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందన్న ఆలోచనతోనే ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మహనీయుల పోరాట స్ఫూర్తిని, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత రాష్ట్రంలోని మొత్తం ఐదు కోట్ల 50 లక్షల మందిపైనా ఉందన్నారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేసి దేశానికి దశదిశను చూపించిన ఏకైక వ్యక్తి తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు. ఇలాంటి గొప్పవారి త్యాగాలందరినీ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. ప్రాంతీయ పార్టీ పెట్టినా.. దేశాభివృద్ధి దృక్పథంతో ముందుకెళ్లిన వ్యక్తి ఎన్టీ రామారావు అని సీఎం చంద్రబాబు వివరించారు.

### ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకే..

మహనీయుల స్ఫూర్తితోనే స్వర్ణాంధ్ర- 2047 తీసుకొచ్చాం. ఒక వ్యక్తి కోసమో, ఒక కులం కోసమో, మతం కోసమో, కుటుంబం కోసమో కాదు.. రాష్ట్రంలోని ప్రతివ్యక్తి, ప్రతి కుటుంబం, ప్రతి ప్రాంతం కోసం ఏమి చేయబోతామనేది చాలా స్పష్టంగా విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను పొందుపరిచామన్నారు. కొందరు నాయకులు త్యాగాలు చేశారు.. మరికొందరు రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారు.. మరికొందరు దేశాన్ని అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషిచేశారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆలోచించారు. కొందరు మాత్రం తమ స్వార్థం కోసం దేశాన్ని, రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఇలా స్వేచ్ఛగా మాట్లాడుకునే పరిస్థితి లేకుండా చేశారు. పొట్టి శ్రీరాములు పుట్టిన ఊర్లో అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ రద్దు చేశారు. చేయాల్సిందంతా చేసి ఇప్పుడు ప్రేమ ఒలకబోస్తున్నారు. 2014లో విభజన జరిగిన తర్వాత 13.5 శాతం వృద్ధి రేటు సాధించాం. ఎవరికీ ఏ కష్టం లేకుండా చేశాం. కానీ.. 2019లో వచ్చిన ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా అమరావతిపై కక్షకట్టి విధ్వంసం చేసింది. పోలవరం ప్రాజెక్టును కూడా నాశనం చేసి రాష్ట్రాన్ని తిరోగమనం వైపు నడిపించారు. తిరిగి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు అర్నెల్లుగా కష్టపడుతున్నాం. మహనీయుల స్ఫూర్తి ఇచ్చిన దృఢ సంకల్పమే మమ్మల్ని ముందుకు తీసుకెళ్తోంది. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీ లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### అమరావతిలో మెమోరియల్

త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో ఇబ్బందులను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఎన్టీ రామారావును మనమంతా గుర్తుపెట్టుకోవాలి. అదే విధంగా చెడుచేసిన వ్యక్తుల్నీ గుర్తుపెట్టుకోవాలి. వచ్చే ఏడాది మార్చి 16 నుంచి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమాన్ని ఘనంగా చేద్దామని తెలిపారు. అమరావతిలో మెమోరియల్ పెట్టి.. ఆయన త్యాగాలను గుర్తుంచుకునేలా చేస్తామని సీఎం చెప్పారు. పొట్టి శ్రీరాములు స్వగ్రామంలో ఆయన ఇంటిని స్మారకంగా అభివృద్ధి చేసి, శాశ్వతంగా గుర్తుంచుకునేలా చేస్తామని తెలిపారు.

2047 నాటికి రాష్ట్రంలోని ప్రతిఒక్కరి ఆదాయం దాదాపు 42 వేల యూఎస్ డాలర్లకు పెరగాలనేదే నా ఆలోచన. రైతు ధాన్యం మిల్లుకు చేరిన వెంటనే రైతు ఖాతాల్లో డబ్బులు పడాలి. ఇవన్నీ సాధ్యమే. అలాంటి విధానాల కోసం ఆలోచిస్తున్నాం. త్వరలో వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకొస్తున్నాం. ఇవన్నీ జరగాలంటే ప్రజల్లో గొప్ప ఆలోచన రావాలి. అందరూ సహకరించాలి. ప్రపంచంలోనే అత్యున్నత పరిపాలనకు నాంది పలకాలనేది మా అభిమతం. ఇందుకు ప్రజలందరూ సహకరించి, ముందుకు రావాలి. సుపరిపాలన ద్వారానే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం. ఈ దిశగా ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఒకేరోజు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లోనూ గ్రామసభలను విజయవంతంగా నిర్వహించిన ఘనత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు చెందుతుంది. అమరజీవి పొట్టి శ్రీరాములుని గౌరవించుకునే ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడాన్ని పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు..

# ఆంధ్రజాతికే మణిదీపం

- కులానికి పరిమితం చేయొద్దు
- జాతి ఉనికి కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు
- ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధే ఆయనకు నిజమైన నివాళి
- ఆత్మార్పణ దినం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మార్పణగావించిన అమరజీవి పొట్టి శ్రీరాములు మనందరికీ చిరస్మరణీయుడని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొనియాడారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడు శ్రీరాములు. ఆయన ఒక కులానికో, జాతికో నాయకుడు కాదు...ఆంధ్ర జాతి మొత్తానికి నాయకుడని స్పష్టం చేశారు. దేశం కోసం బతికిన పొట్టి శ్రీరాములు లాంటి నాయకులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించి 2.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా పురోగతి సాధించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని చెప్పారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఉదయం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణపై రూపొందించిన పుస్తకాన్ని విడుదల చేశారు. డాక్యుమెంటరీని ప్రదర్శించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ...ఎవరైతే మనకోసం త్యాగాలు చేశారో అటువంటి మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం కోసం వర్ధంతి, జయంతి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. ఇలాంటివి చేయడం వల్ల భవిష్యత్తు తరాలకు వారి సేవలను తెలియచెప్పగలం. మనుషులకు మరుపు చాలా సహజం. ఇటువంటి కార్యక్రమాలు ద్వారా మహనీయుల త్యాగాలు గుర్తు చేసుకుంటాం. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు విడిచారు. ఆమరణ దీక్ష సమయంలో ఎంతో క్షోభ అనుభవించారు. కేవలం సమాజం కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం బతికిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. రాష్ట్ర విభజన జరిగిన తరువాతనే ఆయన గొప్పతనం అర్థమైంది. బాధాకరమైన విషయమేమిటంటే అంతటి మహనీయుడిని కూడా కులానికి పరిమితం చేస్తున్నారు. ఆయన విగ్రహం వెతకాలంటే ఆర్య వైశ్య సమాజంలో తప్ప మరెక్కడ దొరకదు. ఆయన ఒక కులానికి, వర్గానికి కాదు... దేశం మొత్తం గర్వించే నాయకుడని పవన్ ఉద్ఘాటించారు.

### తెలుగువారి ఉనికి కోసం ప్రాణత్యాగం

అప్పటికే ఒక వైపు మతప్రాతిపదికన అఖండ భారతం రెండు ముక్కలు కావడంతో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును ప్రధాని నెహ్రూ నేతృత్వంలోని నాటి జాతీయ నాయకత్వం వ్యతిరేకించింది. అయినా తెలుగువారి ఆత్మగౌరవం, ఉనికి కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేశారు. ఆయన చేసిన పోరాటం దేశాన్ని కదిలించింది. ఆయన బలిదానంతో రాష్ట్రం ఏర్పడింది. మన ఉనికి కోసం మద్రాసులో ఆమరణ దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పాడె మోయడానికి కూడా ఆనాడు కష్టపడాల్సి వచ్చిందని చదివి నా గుండె కదిలిపోయింది. ఘంటసాల, మరో నలుగురు కలిసి పాడె మోశారు. ఈ రోజు మనం ఆంధ్రులం అని గర్వంగా చెప్పుకుంటున్నాం అంటే అది ఆ మహనీయుడు బలిదానంతో పెట్టిన భిక్షే అని పవన్ అన్నారు.

### చేయి, చేయి కలిపి..

మన రాష్ట్ర ఏర్పాటు పొట్టి శ్రీరాములు బలిదానం మీద జరిగింది. తెలుగు వారి ఉనికి కోసం ఆయన ప్రాణత్యాగం చేశారు. కుటుంబం, ప్రాంతం వంటి పరిధులను దాటి ఆలోచిస్తేనే ఆయనలా మహానాయకుడిగా ఎదుగుతాం. ఆంధ్రులకు ఒక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు కలలు కంటే... తెలుగువారి ఆత్మగౌరవం కోసం నందమూరి తారకరామారావు పోరాడారు. ఒక రాజకీయ పార్టీని నడపటం చాలా కష్టం, 5 కోట్ల మంది కోసం ప్రభుత్వ విధానాలు రూపొందించడం ఇంకా కష్టం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనను సమర్థవంతంగా నడిపి ప్రజలకు చేరువ చేయడం గొప్ప విషయం. స్వర్ణాంధ్ర విజన్ -2047 డాక్యుమెంట్‌ను రేయింబవళ్లు కష్టపడి, ఎందరో మేధావుల సలహాలు, సూచనలు తీసుకొని రూపొందించారు. విజన్- 2047 ద్వారా కుల, మతాలకు అతీతంగా రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. సమర్థత ఉన్న ఎవరైనా దానిని అందిపుచ్చుకోవచ్చు. విజన్- 2047ను విమర్శిస్తున్నవారు ఒకటే గుర్తుపెట్టుకోవాలి. ఆనాడు ఇలానే విజన్- 2020ను విమర్శించారు. హైదరాబాదులో రాళ్లు, రప్పలు ఉన్న ప్రాంతాలు ఇప్పుడు ఎలా ఉన్నాయో చూడాలి. తప్పకుండా ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంది. చేయిచేయి కలిపి విజన్ -2047 ను ముందుకు తీసుకు వెళ్లేందుకు అందరం కంకణ బద్ధులై ఉంటామని డిప్యూటీ సీఎం పవన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉక్కుమనిషి పటేల్‌కి సీఎం చంద్రబాబు నివాళి





అమరావతి (చైతన్యరథం): దేశ తొలి ఉప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనంగా నివాళులర్పించారు. ఉండవల్లి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి దేశానికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు స్మరించుకున్నారు.

### డిప్యూటీ సీఎం పవన్ నివాళి

భారత తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషిగా మన్ననలు పొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆయనకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఘనంగా నివాళులర్పించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పటేల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

### ప్రజల మనసుల్లో సర్దార్‌గా: మంత్రి లోకేష్

స్వాతంత్ర్య సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు, న్యాయవాది, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆయనకు రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళులర్పించారు. బ్రిటిష్ వారి మెడలు వంచి ప్రజల మదిలో సర్దార్ గా నిలిచిపోయారని కొనియాడారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.

# తెలుగుజాతి గుండెల్లో ఆయన అమరజీవి

- పొట్టి శ్రీరాములుకు మంత్రి లోకేష్ నివాళి



అమరావతి (చైతన్యరథం): ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేసిన శ్రీరాములు తెలుగు ప్రజల గుండెల్లో అమరజీవిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయనకు ఘన నివాళిగా ఆయన వర్ధంతిని ఆత్మార్పణ సంస్మరణ దినంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మహనీయుని సేవలను స్మరించుకుందామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.



# నేలకొరిగిన సంగీత శిఖరం

- జాకీర్ హుస్సేన్ మృతికి సీఎం చంద్రబాబు సంతాపం



అమరావతి (చైతన్యరథం): భారతీయ శాస్త్రీయ సంగీతంలో శిఖర సమానుడు, తబలా మాస్ట్రో జాకీర్ హుస్సేన్ మృతి పట్ల సీఎం చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. తన ప్రదర్శనలతో తరతరాలుగా సంగీత ప్రియులను మంత్ర ముగ్ధులను చేసిన ఆయన ఇక లేరనే విషయం జీర్ణించుకోవటం కష్టంగా ఉందన్నారు. సంగీత ప్రపంచంలో ఆయన స్ఫూర్తి కొనసాగాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

### తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ మృతి
## సంగీత ప్రపంచానికి తీరని లోటు: మంత్రి లోకేష్




అమరావతి (చైతన్యరథం): ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ మృతి పట్ల రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా శ్రోతలకు తబలా వాయిద్యంతో వీనులవిందు చేసిన దిగ్గజ విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ మృతి సంగీత ప్రపంచానికి తీరని లోటన్నారు. ఆయన మృతి తనతో సహా కోట్లాది మంది అభిమానులను విషాద సాగరంలో ముంచేసిందన్నారు.



# నా పెళ్లికి వచ్చి ఆశీర్వదించండి

**- సీఎం చంద్రబాబును ఆహ్వానించిన సింధు**

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లి నివాసంలో ఆదివారం బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు కలిశారు. తన వివాహానికి రావాలని సీఎం చంద్రబాబు గారికి ఆహ్వాన పత్రిక అందించారు. సింధు వెంట ఆమె తండ్రి పీవీ రమణ కూడా ఉన్నారు.



## డిప్యూటీ సీఎం పవన్‌ను పెళ్లికి ఆహ్వానించిన సింధు

అమరావతి (చైతన్యరథం): ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఆదివారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసి త్వరలో జరగనున్న తన వివాహానికి రావాలని ఆహ్వానించారు. సింధు, ఆమె తండ్రి పీవీ రమణ.. ఉప ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# అమరజీవి ఆశయాలే స్ఫూర్తి

- సామాజికవాది, మానవతావాది పొట్టి శ్రీరాములు
- ఆయన ఆత్మార్పణ త్యాగఫలమే భాషా ప్రయుక్త రాష్ట్రాలు
- స్వాతంత్ర్య సమరంలో సైతం చురుకైన పాత్ర
- ఆత్మార్పణ దినం కార్యక్రమంలో మంత్రి పార్థసారథి



విజయవాడ (చైతన్యరథం): సామాజికవాది, మానవతావాది అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవాన్ని విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగానే ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలను కూడా నిర్వహించారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరుకాగా, మంత్రి పార్థసారథి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ కారణంగానే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి గుర్తింపు వచ్చిందన్నారు. పొట్టి శ్రీరాములు స్వాతంత్ర సమరంలో మహాత్మా గాంధీ అడుగుజాడల్లో చురుకుగా పాల్గొని పలుమార్లు జైలు శిక్ష సైతం అనుభవించారని గుర్తుచేశారు. అలాగే అంటరానితనం రూపుమాపేందుకు విశేషంగా కృషి చేశారన్నారు. ఆయన బలిదానం చేసిన రోజున వర్ధంతి వేడుకలను గ్రామగ్రామాన ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన త్యాగనిరతిని భవిష్యత్ తరాలు సైతం గుర్తించేలా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం అరాచక పాలన చేసిందని విమర్శించారు. దిగజారుడు రాజకీయాలు చేశారని, దీంతో ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఆఖరుకు రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్ట్‌ను సైతం నాశనం చేశారని గుర్తు చేశారు. రైతులు పండించిన పంటలను అమ్ముకోలేని స్థితి గత ప్రభుత్వ పాలనలో ఉందన్నారు. సీఎం చంద్రబాబు హైదరాబాద్‌కు మణిమకుటంగా సైబరాబాద్ ను నిర్మించారని, అలాగే మన రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడని మంత్రి పార్థసారథి కొనియాడారు.

### ప్రాణాలు తృణప్రాయంగా: ఎంపీ చిన్ని



విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ ఆంధ్రులు ఆరంభశూరులన్న చోటే అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సాధించి మనకు విముక్తి కల్పించారన్నారు. మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు మదరాసీలని పిలిచేవారని, ఆ రాష్ట్రం వాళ్లు మనల్ని హీనంగా చేసేవారని గుర్తు చేశారు. అటువంటి పరిస్థితుల్లో పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగానికి సైతం సిద్ధపడటమే కాకుండా ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు.

### ఆయన త్యాగఫలమే: బొండా



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జాతిపిత మహాత్మగాంధీ చేతనే.. నువ్వు గట్టివాడివయ్యా అని కితాబు పొందిన ఘనత అమరజీవి పొట్టి శ్రీరాములుకు దక్కిందన్నారు. ఆయన ప్రాణత్యాగ ఫలమే దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతమయిందన్నారు. ఆయన త్యాగఫలమే నేటి ఆంధ్రరాష్ట్రం అన్నారు.

అనంతరం పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అతిధుల చేతుల మీదుగా శాలువాలు, మెమోంటాలతో సత్కరించి ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు ఏవీని ప్రదర్శించారు. కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పి. నారాయణ, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావ్, శ్రీరాం రాజగోపాల్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అమరజీవి త్యాగం చిరస్మరణీయం

**- మంత్రి కందుల దుర్గేష్ నివాళి**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాన్ని సైతం తృణప్రాయంగా అర్పించిన పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తిని భావితరాలకు తెలియజేసేందుకు ఆయన వర్ధంతిని ఆత్మార్పణ దినోత్సవంగా కూటమి ప్రభుత్వం నిర్ణయించి జరపడం హర్షణీయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆయన స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో అగ్ర స్థానంలో నిలుపుతాం.. నవ్యాంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతామని ఒక ప్రకటనలో మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. డిసెంబర్ 15వ తేదీని ఆయన గౌరవార్థం ఆత్మార్పణ దినంగా నిర్వహించడం వల్ల ఆయన కృషి, త్యాగం భవిష్యత్ తరాలకు తెలియడమేగాక స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రం కోసం, దేశం కోసం, ప్రత్యేకించి తెలుగు జాతి కోసం ఆలోచించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని మంత్రి వివరించారు.. అంతేగాక భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన బలిదానమే కారణమయిందన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడిగా పొట్టి శ్రీరాములు కీర్తిగాంచారని మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు.



# బీసీ హాస్టళ్లలో సీసీ కెమెరాలు

- విద్యార్థులకు భద్రతతో కూడిన విద్య
- 26 జిల్లాల్లోనూ బీసీ భవన్‌ల నిర్మాణం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి
- తిరుపతి బీసీ బాలికల హాస్టల్ సందర్శన
- అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళి

తిరుపతి (చైతన్యరథం): బీసీ హాస్టళ్ల విద్యార్థులకు భద్రతతో కూడిన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా ప్రతి హాస్టల్‌లోనూ, గురుకుల పాఠశాలల్లోనూ ఇన్వర్టర్లతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఆదివారం తిరుపతి నగరంలోని బీసీ బాలికల హాస్టల్‌ను మంత్రి సవిత సందర్శించారు. హాస్టల్లో ప్రతి గదిని, బాత్ రూమ్‌లను, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి తమ ప్రభుత్వం రూ.39 వేల కోట్లకు పైగా కేటాయించిందన్నారు. ఏపీ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా బీసీల అభ్యున్నతికి అత్యధిక నిధులు కేటాయించామన్నారు. అందులో భాగంగా బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.25 కోట్లు కేటాయించామన్నారు. బీసీ హాస్టళ్ల విద్యార్థులకు భద్రతతో కూడిన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యంగా నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా హాస్టళ్లల్లో ఇన్వర్టర్లతో పాటు విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. హాస్టళ్లలో పరిశుభ్రమైన వాతావరణంతో పాటు నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తల్లిదండ్రులు ఏ నమ్మకంతో అయితే తమ పిల్లలను బీసీ హాస్టళ్లకు పంపుతున్నారో...అదే భరోసాతో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుతున్నామని మంత్రి సవిత స్పష్టం చేశారు.

### 26 జిల్లాల్లోనూ బీసీ భవనాల నిర్మాణం

రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లోనూ బీసీ భవనాలు నిర్మించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం బీసీ భవన్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ భవనాలన్నీ 70 నుంచి 80 శాతం పూర్తయ్యాయన్నారు. తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ నిర్మాణాలను పట్టించుకోలేదన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన బీసీ భవన్‌లతో పాటు కొత్త జిల్లాల్లోనూ నూతన భవనాలు నిర్మిస్తామన్నారు. గత ప్రభుత్వం బీసీ హాస్టళ్లను కూడా గాలి కొదిలేసిందన్నారు. హాస్టళ్ల మరమ్మతులకు రూపాయి కూడా నిధులివ్వలేదని, చివరికి విద్యార్థుల డైట్ బిల్లులు కూడా చెల్లించలేదని అన్నారు. రంగుల రెడ్డి.. భవనాలకు రంగుల వేయడంపై చూపిన శ్రద్ధ హాస్టళ్ల నిర్వహణపై చూపలేదని జగన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. హాస్టళ్ల భవనాలకు రంగు మార్చి...పేరు మార్చి.. నిర్మాణాలు పూర్తి చేసి ఉంటే బీసీ విద్యార్థులకు ఎంతో మేలు కలిగేదన్నారు. గత 5 ఏళ్లు బీసీలకు అన్ని విధాలా అన్యాయం చేసి..బీసీ ద్రోహిగా జగన్ చరిత్రలో నిలిచిపోయారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ప్రతి ఇంటి నుంచి ఓ వ్యాపార వేత్త


రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సవిత తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలు అందజేస్తామన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు.



బీసీ హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని ఓ ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలినాళ్లలో హాస్టళ్లను సందర్శించినప్పుడు...తీవ్రమైన సమస్యలను గుర్తించామన్నారు. విద్యార్థులకు డైట్ బిల్లులు కూడా రాలేదని వార్డెన్లు తెలిపారన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి...డైట్ బకాయిలు చెల్లించామన్నారు. ఇప్పుడు అన్ని హాస్టళ్లలోనూ నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందిస్తున్నామని మంత్రి సవిత వివరించారు.

### పొట్టి శ్రీరాములు స్ఫూర్తిగా...

అంతకుముందు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి సవిత నివాళులర్పించారు. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. మద్రాసులో తెలుగువారి అవమానాలను భరించలేక...58 రోజుల పాటు ఆమరణదీక్ష చేసి ఆత్మబలిదానం చేశారన్నారు. అటువంటి మహానుభావుని పోరాట స్ఫూర్తితో విద్యార్థినులు ముందకు సాగాలన్నారు. పొట్టి శ్రీరాములు పట్టుదల, అంకుఠిత దీక్ష నేటి తరం యువతకు ఎంతో అవసరమన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరమూ కలిసికట్టుగా కృషి చేద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు నరసింహ యాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం, టీడీపీ బీసీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, కృష్ణ యాదవ్, ఎంప్లాయ్ అసోసియేషన్ అధ్యక్షుడు మునిబాల, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఘనంగా ఆత్మార్పణ దినం













## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో

# చేనేతకు పూర్వ వైభవం

- కార్మికుల ఆర్థిక స్థితి మెరుగుపరిచేందుకు ప్రాధాన్యత
- మార్కెట్ నెట్‌వర్క్ విస్తరణ, చేనేత ఉత్పత్తులకు న్యాయమైన ధర నిర్ధారణ
- కార్మికుల ఆరోగ్య, విద్య అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ
- కేంద్ర చేనేత, జౌళి శాఖల మంత్రి గిరిరాజ్ సింగ్
- మంత్రి సవిత, ఉన్నతాధికారులతో కేంద్ర మంత్రి సమీక్ష



తిరుపతి (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేనేత కార్మికుల ఆర్థిక స్థితి మెరుగుపరిచేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేంద్ర చేనేత, జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. మార్కెట్ నెట్‌వర్క్ విస్తరణ, చేనేత ఉత్పత్తులకు న్యాయమైన ధర వచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆదివారం మధ్యాహ్నం తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత, కమిషనర్ రేఖా రాణితో కలిసి చేనేత, ఆప్కో, టెక్స్‌టైల్ రంగాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో కేంద్ర మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ దేశంలో చేనేత రంగాన్ని కాపాడి, అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.. కార్మికుల ఆరోగ్య, విద్య అవసరాల కోసం ప్రత్యేక శ్రద్ధ చూస్తామన్నారు. రాష్ట్రంలోని చేనేత కార్మికులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తామన్నారు. చేనేత కార్మికుల అభివృద్ధికి అవసరమైన సహాయ, సహకారాలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. చిన్న, సన్న చేనేత కార్మికులకు మగ్గాలు ఏర్పాటు చేసుకేనేందుకు కేంద్రం నుంచి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి సవితతో సమీక్షా సమావేశం నిర్వహించామని, చేనేత, హస్తకళల ద్వారా సంపద సృష్టించే అంశంపై సమీక్షించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే టెక్స్‌టైల్స్, కలంకారి, హస్తకళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ ఇచ్చారు.

**చేనేతల జీవితాల్లో వెలుగులు: మంత్రి సవిత**

రాష్ట్రంలో పత్తి పంట సాగు, నిల్వ, కాలుష్య శాతం తగ్గించి, ఉత్పాదకత పెంచేందుకు, జనపనార ఉత్పత్తులు పెంచేందుకు, చేనేత కార్మికుల అభివృద్ధికి ప్రస్తుతం అమలు చేస్తున్న కార్యక్రమాలు, ఇతర అంశాల గురించి కేంద్ర మంత్రికి రాష్ట్ర మంత్రి సవిత వివరించారు. ధర్మవరంలో చేనేత కార్మికుల అభివృద్ధికి మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు రూ.35.80 కోట్లు, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని చేనేత కార్మికుల అభివృద్ధికి రూ.15 కోట్లు చొప్పున, పెనుకొండ నియోజకవర్గంలో మగ్గాలు, ఇతర ఉపకరణాలు, వ్యక్తిగత వర్క్ షాపుల నిర్మాణం కోసం రూ.6.27 కోట్లు, తుళ్లూరు మండలం శాఖమూరు గ్రామంలో చేనేత, హస్తకళల మ్యూజియం ఏర్పాటుకు రూ.15 కోట్లు, పీఎం-మిత్ర కింద 1000 ఎకరాల్లో మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు కోసం రూ.800 కోట్లు, చీరాల, మంగళగిరి, వెంకటగిరి, మైలవరం, ఎమ్మిగనూరుల్లో 5 మినీ చేనేత/జౌళి క్లస్టర్ల మంజూరు కోసం రూ.200 కోట్లు కోరుతూ ప్రతిపాదనలను కేంద్రమంత్రికి అందజేశారు. ఆ ప్రతిపాదనలు పరిశీలిస్తామని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి సవిత మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో చేనేత ఉత్పత్తుల తయారీపై కేంద్ర మంత్రికి వివరించామని, చేనేత కార్మికుల సమగ్ర సంక్షేమ పథకం, నూలు సరఫరా, నేత కార్మికుల ముద్ర స్కీం వంటి వాటిపై చేనేతలకు అవగాహన కల్పిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలను సద్వినియోగం చేసుకుంటే చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు.

రాష్ర్ట చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత, జౌళి రంగాల వారికి కాటన్ రీసైకిల్, ఫైబర్ పాలిస్టర్‌తో కాటన్ జోడించడం, జనపనార ఉత్పత్తి పెంచడంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చేనేత వస్త్రాలను విరివిగా వాడకంలోకి తీసుకురావడం, వాటి విలువ పెంచడం, మార్కెటింగ్, హస్తకళలు, చేనేతరంగం అభివృద్ధి, ఎగుమతులు పెంచడం ద్వారా చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కో, హ్యాండ్లూమ్స్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి

**- వైసీపీ ఎమ్మెల్యేలపై టీడీపీ నేత బుద్దా ఫైర్**



విజయవాడ (చైతన్యరథం): అసెంబ్లీకి వెళ్లని 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయాలని టీడీపీ నాయకుడు బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. విజయవాడలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేలకు అసెంబ్లీ అంటే ఒక దేవాలయం అని అభివర్ణించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులుగా ఆయా నియోజకవర్గాల సమస్యలను ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రస్తావించాలి. అయితే 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం అసెంబ్లీకి రాకుండా ఆ ప్రజలనే అవమానిస్తున్నారు. అసెంబ్లీకి రాకున్నా ఆ 11 మందికి ప్రతినెలా లక్షా 75వేల రూపాయలు వారి ఖాతాల్లో పడుతున్నాయి. ప్రజల గురించి ఒక్కరోజు కూడా అసెంబ్లీలో మాట్లాడలేదు.. అసలు అసెంబ్లీకి వెళ్లనేలేదు. ఇక నుంచి ఆ 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలను మేము మేకలుగా పరిగణిస్తాం. వైసీపీలో 11 మేకలు ఉన్నాయి.. ప్రజాధనాన్ని శుభ్రంగా మేస్తున్నాయని చెప్పాల్సి ఉంది. వారిలో ఒక పెద్ద మేక ఉంది... ఎప్పుడు ఏం మాట్లాడతారో, ఏం చెబుతారో తెలియదు. గతంలో సీఎంగా పని చేసిన ఆ వ్యక్తికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడంతో.. బెంగళూరుకు పారిపోయారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలని మిమ్మలను ఎమ్మెల్యేగా గెలిపించారు. అసెంబ్లీకి వెళ్లని మీకు ఎమ్మెల్యేలుగా కొనసాగే అర్హత లేదు. వెంటనే రాజీనామా చేయాలని బుద్దా డిమాండ్ చేశారు.

**ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు**

గతంలో చంద్రబాబు అసెంబ్లీ నుంచి బయటకు వచ్చారంటే.. దానికి ఒక కారణం ఉంది. ఆ రోజు మీరు నిండు సభలో ఆయనను, ఆయన కుటుంబాన్ని అవమానించారు కాబట్టి అసెంబ్లీని బహిష్కరించి బయటకు వచ్చారు. మిగతా సభ్యులంతా అసెంబ్లీకి వెళ్లి.. ప్రజల తరపున గళం విప్పారు. వారివారి నియోజకవర్గాలలో ప్రజా సమస్యలపై ప్రస్తావించారు. జగన్ తల్లిని, భార్యను ఎవరైనా ఏమన్నారా.. మీలాగా బూతులు తిట్టారా. జగన్‌కు ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు. దానికి వైసీపీలోని మిగతా ఎమ్మెల్యేలను కూడా అసెంబ్లీకి రానివ్వడం లేదు. ప్రజలు 18 సీట్లు ఇస్తే.. ప్రతిపక్ష హోదా వచ్చేది. ఇదే విషయాన్ని గతంలో జగనే స్వయంగా అసెంబ్లీలో చెప్పాడు కదా. ఇకనైనా 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లి.. ప్రజల తరపున మాట్లాడాలి. వెళ్లేది లేదంటే.. ఇప్పటి వరకు తీసుకున్న జీతాలు కూడా వెనక్కి ఇచ్చి, రాజీనామాలు చేయాలి. అసలు అసెంబ్లీకి వెళ్లని మిమ్మలను ఎమ్మెల్యేలుగా ఎలా పరిగణించాలి. ప్రజల తరపున నిలబడని మీకు ఎమ్మెల్యేలుగా కొనసాగే అర్హత కూడా లేదని బుద్దా అన్నారు.

**ప్రజలే నిలదీయాలి**

చంద్రబాబుకు జరిగిన అవమానంతోనే ఆనాడు అసెంబ్లీ కి రానని శపథం చేశారు. మళ్లీ సీఎంగా మాత్రమే అడుగు పెడతానని చెప్పి వెళ్లిన చంద్రబాబుకు ప్రజలు కూడా బ్రహ్మాండమైన మెజారిటీతో పట్టం కట్టారు. నేడు అసెంబ్లీలో సీఎంగా ఆయన పని తీరును ప్రజలంతా హర్షిస్తున్నారు. మంగమ్మ శపథం అంటూ ఆనాడు నోరు పారేసుకున్న కొడాలి నాని ఇప్పుడు ఎక్కడ. చంద్రబాబుది చాణక్య శపథం కాబట్టే.. ప్రజలు కూడా అండగా నిలబడ్డారు. అడ్రస్ లేకుండా పోయినా కొడాలి నాని, వల్లభనేని వంశీల ఆచూకి తెలియ చేస్తే 1,116 బహుమానం ఇస్తాం. వారి ఆచూకీ తెలిసి, పోలీసులకు అప్పగిస్తే.. తప్పకుండా బహుమానం ఉంటుంది. జగన్ విధానాలు, పోకడనలు నచ్చక అనేక మంది వైసీపీని వీడి బయటకు వస్తున్నారు. వైసీపీ త్వరలో పూర్తిగా ఖాళీ అయిపోవడం ఖాయం. తన పని అయిపోయిందని భావించిన జగన్.. బెంగళూరుకు పూర్తిగా మకాం మార్చాలని చూస్తున్నారు. జగన్ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎంతో మందిని ఇబ్బందులు పెట్టారు. అయినా ఎవరూ భయపడకుండా చంద్రబాబుకు అండగా నిలబడి.. ఎన్నో కేసులు ఎదుర్కొన్నారు. నేను కూడా దమ్ముగా నిలబడ్డా. ప్రజల పక్షాన పోరాటం చేస్తూ.. పార్టీకోసం, చంద్రబాబు కోసం పని చేశాను. అధికారం కోల్పోగానే మీలాగా మేము పారిపోయి దాక్కోలేదు. చంద్రబాబు గతంలో ఓటమి చెందినా.. ప్రజల కోసం నిలబడ్డారు. ఒక్క ఓటమితోనే జగన్‌తో పాటు, ఆ రోజు నోరు పారేసుకున్న వారంతా తోక ముడిచారు. మీకు అధికారం, పదవులు ఉంటేనే రంకెలు వేస్తారా. పదవులు పోగానే.. ప్రజలను పట్టించుకోకుండా పారిపోతారా? జగన్ చేసిన పాపాలకు.. ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. ఇంకా సిగ్గు లేకండా ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామంటున్నారు. ప్రజలు కూడా నియోజవర్గాలలో వైసీపీ ఎమ్మెల్యేలను నిలదీయాలి. ఓట్లు వేసి గెలిపిస్తే.. అసెంబ్లీకి వెళ్లి సమస్యలను ఎందుకు ప్రస్తావించటం లేదని ప్రశ్నించాలి. ప్రజల తీర్పుకు ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు.



# ప్రజా వేదికలో పాల్గొనే మంత్రులు, నాయకుల షెడ్యూల్

అమరావతి (చైతన్యరథం): ఈ నెల 16 (సోమవారం)వ తేదీ నుండి 28వ తేదీ వరకు ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరించే మంత్రులు, పార్టీ నాయకుల జాబితాను తెలుగుదేశం పార్టీ విడుదల చేసింది. టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుశారం మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మంత్రులు, పార్టీ నాయకులు ఎన్టీఆర్ భవన్‌లో ప్రజలకు, టీడీపీ శ్రేణులకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారు.

**ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రులు, నాయకుల షెడ్యూల్:**

**16.12.2024 :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి కేఎస్ జవహర్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, APLIDC చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు.

**17.12.2024 :** ప్రభుత్వ సలహాదారులు ఎండీ షరీఫ్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, SEEDAP చైర్మన్ గునపాటి దీపక్ రెడ్డి.

**18.12.2024 :** రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, APGWDC చైర్మన్ మల్ల సురేంద్ర.

**19.12.2024 :** మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, APCOGFL చైర్మన్ గండి బాబ్జి.

**20.12.2024 :** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, రాష్ట్ర మంత్రి ఎస్ సవిత, AP SB&OCWAC చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు.

**21.12.2024 :** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, మరియు APSACDA చైర్మన్ ఆనం వెంకటరమణా రెడ్డి.

**23.12.2024 :** ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రావినాయుడు, KUDA చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు.

**24.12.2024 :** రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి, APIIC చైర్మన్ మంతెన రామరాజు, చూరూరాజూరా చైర్మన్ శావల దేవదత్.

**26.12.2024 :** రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, APUFIDC చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ.

**27.12.2024 :** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, RUDA చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి.

**28.12.2024 :** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, APSTCFC చైర్మన్ బోరగం శ్రీనివాసులు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలి

◆సాగునీటి సంఘాల అధ్యక్షులకు

ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సూచన



లక్కవరపుకోట (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లు రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి అన్నారు. ఆదివారం లక్కవరపుకోట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సాగునీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్ష, టిసి మెంబర్ల సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. శృంగవరపుకోట నియోజకవర్గంలోని 85 సాగునీటి సంఘాలకు పారదర్శకంగా ఎన్నికల నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 85 నీటి సంఘాలకు ప్రశాంతంగా జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన 75 మంది అధ్యక్ష, ఉపాధ్యక్ష, మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని మరో 7 వాయిదా పడ్డాయని తెలిపారు. సాగునీటి సంఘాల ఏకగ్రీవంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్ష, టిసి మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు కృషిచేసిన అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గంలో భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ శృంగవరపుకోట నియోజకవర్గంలోని సాగునీటి సంఘాలు ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ప్రజాభిమానంతో పాటు బలమైన నాయకులు కార్యకర్తలు ఉండటం వల్ల సాగునీటి సంఘ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి అని తెలిపారు. సాగునీటి సంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులు రైతులను సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడా సాగునీటి కొరత రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాతల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

◆రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టీకరణ

◆ నీటి సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు సన్మానం



అనంతగిరి (చైతన్యరథం): ఎన్డీఏ ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉంటుందని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కివర్ల గ్రామ పంచాయతీలో శనివారం జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో తెలుగుదేశం బలపర్చిన కివర్ల బారికి కృష్ణమూర్తి అధ్యక్షులుగా కూడా జోగులు ఉపాధ్యక్షులుగా సభ్యులుగా పాంగి దారప్ప, కె రామన్న దొర ఏకగ్రీవం గా ఎన్నికవడం తో వాళ్ళని అభినందిస్తూ పూలదండ శాలువాతో అధ్యక్షా ఉపాధ్యక్ష, సభ్యులను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ సన్మానించారు. అనంతరం కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలతో రైతు ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుంది అని రైతులకు ఉచిత విత్తనాలు భవిష్యత్తులో ట్రాక్టర్లు ట్రిలర్లు ఇరిగేషన్ ద్వారా చెక్ డ్యాం లు నిర్మించే విధంగా చేస్తామని త్వరలో పివిటీజి రైతులకు దుక్కి దున్ని కోవడానికి యేడ్లు ఇచ్చేందుకు సచివాలయం అగ్రికల్చర్ హార్టికల్చర్ ద్వారా పేర్లు తీసుకుంటున్నాం అని రైతు అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వ పాలన ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, మాజీ ఎంపీటీసీ దేముడు, మాజీ ఎంపీటీసీ నూకరాజు, మాజీ సర్పంచ్ వెంకటరావు, టీడీపీ నాయకులు గణేష్, అచ్చిబాబు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# సుపథ ప్రతిభా పరీక్షలు అభినందనీయం

◆ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రశంస

ఎస్.కోట (చైతన్యరథం): మాతృభాషా, సంస్కృతి సాంప్రదాయ, మానవతా విలువల పరిరక్షణ లక్ష్యంగా ప్రతి యేటా సుపథ సేవా సంఘం వారు నిర్వహిస్తున్న సుపథ ప్రతిభా పరీక్షలను శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కొనియాడారు. ఆదివారం ఎస్.కోట పట్టణ కేంద్రంలో గల బాలిక హైస్కూల్లో నిర్వహించిన సుపథ ప్రతిభా పరీక్షలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆమె బహుమతులు అందజేశారు. అనేకమంది సహకారంతో చిన్నారులందరికి విలువలు, సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేయాలని కృతనిశ్చయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న శ్రీహరి శర్మ, భాస్కర్ శర్మను అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 500 మంది విద్యార్థులందరూ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీఎస్.నాయుడు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు సాయిరాం (అప్పలరాజు), ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్,నియోజకవర్గ ఐటీడీ ఉపాధ్యక్షులు అనకాపల్లి చెల్లయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ రాజేంద్ర, హైటెక్ సురేష్, పెదగాద రాజు,బోనంగి జ్యోతి, బోత్తల సన్యాసిరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు అమరజీవి

◆పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్ నివాళి



పాతపట్నం (చైతన్యరథం): గుడివాడ (చైతన్యరథం):అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని అర్పించిన మహనీయుడని, తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన ప్రాణ త్యాగాన్ని ఎన్నటికీ మరువలేమని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు కొనియాడారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే కార్యాలయంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగు వారికంటూ ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని, ఆ ఆశయ సాధన కోసం మొట్టమొదటిగా నినదించి 1953వ సంవత్సరంలో ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.

**సర్దార్, అమరజీవి పోరాటాలు మరువలేనివి: కిడారి**

పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో స్వాతంత్ర సమరయోధుదు సర్దార్ వల్లభాయ్ పటేల్ , ఆంధ్ర రాష్ట్ర అవతరణకై ఉద్యమం చేసిన పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ కీలక పాత్ర పోషించారని, దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. దేశం కోసం బ్రిటిష్ వారితో చేసిన ఉద్యమం మరువలేనిది అని, వారి ఉద్యమం ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అలాగే పొట్టిశ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు స్వాతంత్ర ఉద్యమ తరహాలో పోరాటం చేశారని తెలిపారు. మహాత్మా గాంధీతో కలిసి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. పొట్టి శ్రీరాములు పోరాటం ఫలింతంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని వారి త్యాగాలు మరువలేనివి అని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జిసిసి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, ఎంపీటీసీ మహేశ్వరరావు, సర్పంచ్ పాంగి పాండు రంగస్వామి, మాజీ ఎంపీటీసీ దేముడు, మాజీ ఎంపీటీసీ నూకరాజు, మాజీ సర్పంచ్ వెంకటరావు, టీడీపీ నాయకులు త్రినాథ్, అచ్చిబాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# ఉత్సాహంగా విశాఖ నేవీ మారథాన్

విశాఖపట్టణం (చైతన్యరథం): భారత నౌకాదళం ఈస్టర్న్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో విశాఖ ఆర్కే బీచ్‌రోడ్‌లో ఆదివారం నిర్వహించిన 9వ వైజాగ్ నేవీ మారథాన్-2024 ఉత్సాహంగా సాగింది. ఈ మారథాన్‌లో సుమారు 15 వేల మంది స్థానికులు, ఇతర రాష్ట్రాలు, 9 దేశాల నుంచి వచ్చిన మారథాన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

నిర్వాహకులు నాలుగు విభాగాల్లో 42, 21, 10, 5 కి. మీల మారథాన్ నిర్వహించగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈస్టర్న్ నేవల్ కమాండ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్ జెండాను ఊపి మారథాన్ ప్రారంభించారు. మారథాన్‌లో విజేతలగా నిలిచిన వారికి రూ. 10 లక్షలు అందజేశారు.

ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ రాజేశ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య జీవనప్రమాణాలు పెంచేందుకు మారథాన్ వంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. అందరూ ఆరోగ్యకరంగా ఉన్నప్పుడు ఆరోగ్య సమాజాన్ని తయారు చేసుకోవచ్చని అన్నారు.







# ఆడపిల్ల భారం కాదు.. బాధ్యతకు ప్రతిరూపం

### ◆మంత్రి నిమ్మల ఉద్బోధ

పాలకొల్లు (చైతన్యరథం): ఆడపిల్లలంటే భారం కాదు బాధ్యతకు ప్రతిరూపం అని మంత్రి నిమ్మల రామానాయుడు అభివర్ణించారు. ఆదివారం పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో సేవ్ గర్ల్ చైల్డ్ పేరిట అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 2కే రన్‌ను ప్రారంభించారు. ఆ కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ నాగరాణి, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నిమ్మల రామాయుడు మాట్లాడుతూ.. తాను మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రతి రెండేళ్లకోసారి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాజిక బాధ్యత కింద ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. ఆడపిల్లల సంఖ్య నానాటికీ తగ్గిపోతోంది. ఒకప్పుడు ఇంట్లో ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పుట్టిందని మురిసిపోయేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. ఈ పరిస్థితిలో మార్పు రావాలని పిలుపునిచ్చారు. తల్లికి సాయం, తండ్రికి స్నేహం, అన్నదమ్ముళ్లకు ఆసరా అయ్యే ఆడపిల్లలను భారం అనుకోకూడదని మంత్రి నిమ్మల హితవు పలికారు. ఆడపిల్ల ఉంటే ఇంటికి అందమని.. అవకాశాలు ఇస్తే వాళ్లు అద్భుతంగా రాణిస్తారని నిమ్మల ఉద్ఘాటించారు. భ్రూణ హత్యలను నిర్మూలిద్దాం, ఆడపిల్లలను రక్షించుకుందాం అంటూ నినదించారు. టీడీపీ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఆడపిల్లల రక్షణ కోసం ఎంతగానో కృషి చేస్తుందని నిమ్మల పేర్కొన్నారు. దివంగత ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని గుర్తు చేశారు. మహిళలు ఎవరిపైనా ఆధారపడకూడదనే




ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.

**మగపిల్లలనూ పద్ధతిగా పెంచాలి: హోం మంత్రి**

కార్యక్రమంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ మగ పిల్లలను సరిగ్గా పెంచితే, ఈ రోజు ఇన్ని ఘోరాలు జరగవని అభిప్రాయపడ్డారు. ఆడపిల్లలను పద్ధతిగా పెంచినట్లే, మగపిల్లలను కూడా అంతే పద్ధతిగా తల్లిదండ్రులు పెంచాలి. నెలల పిల్లల్లోనూ ఆడదాన్ని చూస్తున్న మృగాలు ఉన్న సమాజంలో ఉన్నాం. నెలల పిల్లలపైనా, ఆరేళ్ల చిన్నారుల పైనా అకృత్యాలు జరుగుతున్నాయి. ఆడపిల్లలను రక్షించే వారిని హీరోలా చూసే రోజులు రావాలని ఆకాంక్షించారు.



# రెచ్చిపోయిన ప్రేమోన్మాది

### ◆కూతురుని వేధించవద్దన్నందుకు తండ్రిని చంపేశాడు

ఏలూరు (చైతన్యరథం): తన కుమార్తె వెంట పడొద్దని హెచ్చరించిన ఓ తండ్రిపై ప్రేమోన్మాది రెచ్చిపోయాడు. బిడ్డను వేధించవద్దని చెప్పిన పాపానికి బాలిక తండ్రిపై ఉన్మాది కత్తితో దాడికి తెగబడ్డాడు. అత్యంత దారుణంగా పొడిచి ప్రాణాలు తీశాడు. ఏలూరులో జరిగిన ఈ ఘటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.

**మృతదేహం లభ్యం**

ఏలూరు రామకృష్ణాపురం రైల్వే బ్రిడ్జి 39వ పిల్లర్ వద్ద శనివారం ఓ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. విచారణలో సంచలన విషయాలను పోలీసులు గుర్తించారు. హతుడు ఆటో డ్రైవర్ షేక్ వెంకట కనకరాజు అలియాస్ బెగ్గర్ రాజుగా పోలీసులు నిర్ధరించారు. వెంకటాపురం ప్రాంతానికి చెందిన కార్తీక్ అనే యువకుడు హత్యకు పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. ఏలూరు రామకృష్ణాపురం ప్రాంతంలో వెంకట కనకరాజు అలియాస్ బెగ్గర్ రాజు అనే ఆటోడ్రైవర్ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే అదే ప్రాంతానికి చెందిన కార్తీక్ అనే యువకుడు రాజు కుమార్తె (మైనర్)ను ప్రేమ, పెళ్లి పేరుతో వేధించడం మొదలుపెట్టాడు. నెలలు తరబడి అతను వెంటపడినా బాలిక మాత్రం ఒప్పుకోలేదు. ఎక్కడికి వెళ్లినా వెంటపడుతూ వేధిస్తుండడంతో తట్టుకోలేక విషయాన్ని తండ్రికి చెప్పింది. దీంతో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ తలెత్తింది. ఆ తర్వాత కార్తీక్ కుటుంబం వెంకటాపురం ప్రాంతానికి వెళ్లిపోయింది.

**దారుణ హత్య**

అయితే ప్రాంతం మారినా నిందితుడు మాత్రం రామకృష్ణాపురానికి తరచూ వస్తూ బాలికను వేధించేవాడు. ఇదే క్రమంలో ఈనెల 13న మళ్లీ బాలిక ఉంటున్న ప్రాంతానికి నిందితుడు కార్తీక్ వచ్చాడు. పెళ్లి చేసుకోవాలంటూ బాలికను వేధించడం మొదలుపెట్టాడు. ఇది గమనించిన కనకరాజు వెంటనే అతన్ని మందలించాడు. తన కుమార్తె వెంట పడొద్దని హెచ్చరించాడు. ఇద్దరి మధ్య వాగ్వాదంతో కోపోద్రిక్తుడైన కార్తీక్.. తన వెంట తెచ్చుకున్న కత్తితో బాలిక తండ్రిపై దాడికి తెగబడ్డాడు. గొంతుపై పలుమార్లు పొడిచి హత్యా చేశాడు. అనంతరం మృతదేహాన్ని రైల్వే ఓవర్ బ్రిడ్జి 39వ పిల్లర్ వద్ద పడేశాడు.

## నేడు జాబ్ మేళా

ముమ్మిడివరం (చైతన్యరథం) : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబంధించి 16వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డి.హరిశేషు ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాలో మూడు కంపెనీల్లో సుమారు 200కు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, డిప్లమో, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, పీజీ చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఇంటర్వ్యూకు బయోడేటా, ఆధార్, ఐడీ అడ్రస్ ప్రూఫ్, పాస్‌పోర్టు సైజు ఫొటోలు, విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు శ్రీదేవి సెల్: 8341648470, రాజేంద్ర సెల్: 8247645389లలో సంప్రదించాలన్నారు.






# ఘనంగా శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు

### ◆పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

రంగంపేట (చైతన్యరథం): రంగంపేటలోని కుచ్చర్లపాటి శివరామరాజు నివాసంలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా విశ్వశాంతికై ఆంధ్రప్రదేశ్ వేదాధ్యయన విభాగం ఆధ్వర్యాన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ కొటారు సాయి శ్రీహరి ప్రసాద శర్మ సారథ్యంలో 106 వ నమామి సాయి శత రుద్రీయం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగంపేట మండల ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, తూర్పుగోదావరి జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, శ్రీ సత్యసాయి బాబా భక్తులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నీటి సంఘం చైర్మన్లకు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సన్మానం

అనపర్తి (చైతన్యరథం): అనపర్తి మండలం రామవరంలో అనపర్తి నీటి సంఘ అధ్యక్షులుగా తమలంపూడి సుధాకర్‌రెడ్డి, కొమరిపాలెం నీటి సంఘం అధ్యక్షులుగా కర్రి వెంకటరెడ్డి (వెంకన్నబాబు) నీటి సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారిని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని అనపర్తి నీటిసంఘ అధ్యక్షులు తమలంపూడి సుధాకర్‌రెడ్డి, కొమరిపాలెం నీటి సంఘం అధ్యక్షులు కర్రి వెంకటరెడ్డి (వెంకన్నబాబు), నీటి సంఘ సభ్యులు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపర్తి టౌన్ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, నీటి సంఘ సభ్యులు పాల్గొన్నారు.









# పొట్టిశ్రీరాములు స్ఫూర్తితో స్వర్ణాంధ్ర సాధనకు సీఎం చంద్రబాబు కృషి

- విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ స్పష్టీకరణ
- తెలుగు వారికి నిత్య చిరస్మరణీయుడు పొట్టిశ్రీరాములు
- పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళి

విజయవాడ (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్రం అవతరణ కోసం ఆత్మ బలిదానం చేసిన త్యాగధనుడు, భాషాప్రయుక్త రాష్ట్రానికి ఆద్యుడు అమరజీవి పొట్టిశ్రీరాములు స్ఫూర్తితో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధితో పాటు స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్య సాధనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతున్నారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు.

పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం-భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావం కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు అచ్చెన్ననాయుడు, కొలుసుపార్థసారథి, నారాయణ, ఎమ్మెల్యేలు విప్ బొండా ఉమామహేశ్వరరావు, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), యార్లగడ్డ వెంకట్రావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్‌లతో పాటు కలిసి ఎంపి కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు.

సభా ప్రారంభానికి ముందుగా అందరూ పొట్టి శ్రీరాములు విగ్రహం, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు వారికి నిత్య చిరస్మరణీయుడన్నారు. పొట్టిశ్రీరాములు ఆనాడు పూనుకోకపోతే, మనకు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేది కాదన్నారు. పొట్టిశ్రీరాములు త్యాగం వెలకట్టలేనిదని పేర్కొన్నారు.

అదేవిధంగా ఒక స్ఫూర్తితో తెలుగు జాతి కోసం, ఎన్ని అవాంతరాలు ఎదురైనా భరించి రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు రూపకల్పన చేసిన విజన్ 2020 ఫలాలను అందుకున్న లక్షల మందిలో తాను ఒకడినని తెలిపారు. రాబోయే కాలంలో మన బిడ్డల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపకల్పన స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్య సాధనకు మనందరం కలిసికట్టుగాఐక్యతతో కృషి చేద్దామని ఎంపి కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు.

### గాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహాల ఆవిష్కరణ

విజయవాడ 27వ డివిజన్ పరిధిలోని గులాబీతోటలో అమరావతి వాకర్ క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, 'శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాలను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ, గతంలో తాను 2014 నుండి 2019 వరకు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ ప్రాంత వాసులకు పలు సౌకర్యాలు కల్పించానని తెలిపారుఉ. దీనిలో భాగంగా దాసరి నారాయణరావు కాపు సంఘ భవనానికి శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, జనసేన సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ, చెన్నం రామకృష్ణ, రాము, వసంత కుమార్, బందారు కొండా, శ్రీను, రషీద్, దాసరి నాగరాజు, సుధాకర్, వాసు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ (చైతన్యరథం):అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని అర్పించిన మహనీయుడని, తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన ప్రాణ త్యాగాన్ని ఎన్నటికీ మరువలేమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు.

ఆదివారం అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా గుడివాడ పట్టణ వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మార్పణ దిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము,ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరావు, వైశ్య సంఘాల పెద్దలు అంబికా కృష్ణ, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించిన నాయకులు... జోహార్ పొట్టి శ్రీరాములు అంటూ నినాదాలు చేశారు.

కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ తెలుగు వారికంటూ ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని, ఆ ఆశయ సాధన కోసం మొట్టమొదటిగా నినందించి 1953వ సంవత్సరంలో ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.దాదాపు 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి అని, ఆయన సాధించిన త్యాగ ఫలాలను ఈ రోజు తెలుగు వారందరూ అనుభవిస్తున్నారని, అటువంటి మహనీయుడిని తెలుగు ప్రజలందరూ గుర్తుపెట్టుకుని ఘనంగా నివాళులర్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పునరుద్ఘటించారు.

ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు అమరుడై మరణించినప్పటికీ ఆంధ్రుల హృదయాల్లో శాశ్వతంగా జీవించే ఉన్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ వైశ్య సంఘ అధ్యక్షుడు జవ్వాజీ గంగరాజు, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు,సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరు జగన్మోహన్రావు,యక్కలి మణిదీప్, పట్టణ వైశ్య సంఘాల పెద్దలు పోకూరి మోహనరావు, బొగ్గారపు తిరుపతయ్య, కొనకళ్ళ సీతయ్య,మాజీ ఎంఈఓ భవిరి శంకర్నాథ్, గుడివాడ పట్టణంలోని పలు స్వచ్ఛంద సామాజిక సంస్థల ప్రతినిధులు, పలువురు కూటమి నాయకులు, పట్టణ వైశ్య సంఘాల పెద్దలు, ప్రజానీకం పాల్గొన్నారు.

### పొట్టిశ్రీరాములు త్యాగం వెలకట్టలేనిది:ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం): తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాముల త్యాగాన్ని వెలకట్టలేమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కాకానినగర్ కార్యాలయంలో స్థానిక నేతలతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు మూలకారణం పొట్టి శ్రీరాములు చేసిన ఆమరణ నిరాహార దీక్ష అని తెలిపారు. ఆయన చేసిన త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని కొనియాడారు. అయన పోరాట పటిమను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

### అమరజీవి సేవలు చిరస్మరణీయం:మాజీ మంత్రి దేవినేని ఉమా నివాళి

గొల్లపూడి (చైతన్యరథం): మహనీయుల సేవలు చిరస్మరణీయమని, అమరజీవి పొటి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్‌పటేల్ వర్ధంతి సందర్భంగా గొల్లపూడి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక నేతలతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలుగు భాషకున్న ప్రాముఖ్యత, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో కలిగే లాభాలను దృష్టిలో ఉంచుకుని పొట్టి శ్రీరాములు అహింసా పద్ధతిలో పోరాటాన్ని కొనసాగించారని తెలిపారు. గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో పాటు పడ్డారని చెప్పారు. ఇతరుల కోసం తమ జీవితాన్ని ఫణంగా పెట్టి పోరాడేవాడే నాయకుడిగా నిలుస్తాడన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు ఇందుకు నిదర్శనమని అన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం ఎంతవరకైనా వెళ్లాలన్న ఆయన దృఢ సంకల్పం ఎంతో గొప్పదన్నారు. , ఎంతో పట్టుదలతో దీక్షను కొనసాగించి చివరకు ప్రాణత్యాగం చేశారని వివరించారు.

### అమరజీవి త్యాగం వెలకట్టలేనిది:వసంత

ఆంధ్రరాష్ట్ర అవతరణకు ప్రాణాలర్పించిన దివంగత పొట్టి శ్రీరాములు త్యాగం వెలకట్టలేనిదని, అయన సేవలు చిరస్మరణీయమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో ఆదివారం ఆత్మార్పణ దినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి శాసనసభ్యులు కృష్ణప్రసాదు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఆయన చేసిన త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని కొనియాడారు. ఆయన త్యాగాన్ని గౌరవిస్తూ కూటమి ప్రభుత్వం ఆయన వర్ధంతిని ఆత్మార్పణ దినంగా నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు అందరూ చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. వారి అడుగుజాడల్లో నడవాలన్నారు.

### తిరువూరులో అమరజీవి విగ్రహ నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన

తిరువూరు (చైతన్యరథం): తిరువూరు చీరాల సెంటర్లో అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహ నిర్మాణానికి ఎంఎల్‌ఏ కొలికపూడి శ్రీనివాసరావు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడుతూ, తెలుగు మాట్లాడేవారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని అమరజీవి పొట్టి శ్రీరాములు మద్రాస్‌లో 1952లో 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. ఇక నుండి చీరాల సెంటర్ పేరు పొట్టి శ్రీరాములు సెంటర్ గా నామకరణం చేస్తున్నామని తెలిపారు.

# విజయవాడ నగరాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

- ఎంపి కేశినేని శివనాథ్ పిలుపు
- తూర్పు కాపు విద్యా విజ్ఞాన భవన్ ప్రారంభోత్సవం

విజయవాడ : తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో సొంత నిధులతో తూర్పు కాపు విద్యా విజ్ఞాన భవన్ నిర్మించుకోవటం ఎంతో ఆనందంగా వుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. సెంట్రల్ నియోజకవర్గం 27వ డివిజన్‌లోని గులాబి తోటలో నిర్మించిన తూర్పు కాపు విద్యా విజ్ఞాన భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపి కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఎంపి కేశినేని శివనాథ్‌కి ఆ సంఘ నాయకులు ఘన స్వాగతం పలికారు. పూజకార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ భవనం అంతా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తానన్నారు. త్వరలో నగరం రూపరేఖలు మారనున్నాయని, నగరాభివృద్ధిలో పెద్దలందరి సహకారం కావాలని కోరారు. తూర్పు కాపు



విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం నాయకులు ఎంపి కేశినేని శివనాథ్ ను గజమాలతో సత్కరించారు.

అనంతరం ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ తూర్పు కాపు సామాజిక వర్గం ఎంతో చరిత్ర కలిగినదని, ఈ సామాజిక వర్గం మిగతా సామాజిక వర్గాలకు తోడ్పాటు అందించడమే కాకుండా సమాజ శ్రేయస్సు ద్వారా ముందుకు పోతా ఉంటారని, మీరు ఎక్కువగా ఉత్తరాంధ్ర నుంచి వలస వచ్చిన వారితో పాటు ఇక్కడ ఏళ్ల తరబడి నివసిస్తున్నవారు అందరూ కూడా అత్యంత సన్నిహితంగా ఉన్నారు అని అన్నారు. ఈరోజు ఇక్కడ విద్యా విజ్ఞాన భవనాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామం అని, ఈ సామాజిక వర్గానికి సంబంధించిన ఏ శుభకార్యమైన వారి పిల్లల అభ్యున్నత కోసం ఈ భవనం పూర్తిస్థాయిలో అన్ని సదుపాయాలను నియోజకవర్గ శాసన సభ్యులుగా అందిస్తానని బొండా ఉమా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం అధ్యక్షులు కోన శ్రీహరి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు యలకల చలపతి రావు, ప్రధాన కార్యదర్శి చింతా సింహాచలం, కోశాధికారి పిన్నింటి రామారావు, కార్యనిర్వాహక కార్యదర్శి చీమల వెంకట రమణ, మాజీ అధ్యక్షులు కునుకు రాజశేఖర్ , ఉపాధ్యక్షులు కె.యస్.ఆర్.నాయుడు, ఇజ్జాడ తేజేష్, పిన్నింటి గణేష్, మీసాల రామకృష్ణ, కర్రోతి రామచంద్ర, కలిశెట్టి కనకారావు, కరణం వెంకటరమణ, ఇప్పిలి రామ్మోహనరావు, పిన్నింటి శ్రీనివాస్, కడగల చంద్రశేఖర్ లతో పాటు కార్యదర్శులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్




- జిల్లా నలుమూలల నుంచి భారీగా వచ్చిన యువత
- 800 మందికి స్పాట్ ఆఫర్ లెటర్లు అందించిన ఎమ్మెల్యే
- షార్ట్‌లిస్ట్ అయిన 1700 మందికి త్వరలో ఆఫర్ లెటర్లు
- వేమిరెడ్డి దంపతులకు ధన్యవాదాలు తెలిపిన యువతీయువకులు
- త్వరలో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగరహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం

నెల్లూరు, (చైతన్యరథం) :మెగా జాబ్ మేళాను ఘనంగా నిర్వహించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. మెగా జాబ్ మేళాకు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాకు దాదాపు 8000 మంది హాజరు కాగా.. దాదాపు 2500 మంది ఎంపికయినట్లు తెలిపారు. ఇందులో స్పాట్‌లోనే 800 మందికి ఆఫర్ లెటర్లు అందించారు. మిగతా వారికి సోమవారం అందించనున్నట్లు వివరించారు. ఈ మెగా జాబ్ మేళా ముగింపు వేడుకల్లో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన సతీమణి కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డితో పాటు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగాలు పొందిన వారు ఆనందంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులతో ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో పాల్గొన్న ప్రతి ఒక్కరి విద్యార్హతలు తగ్గ ఉద్యోగం రావాలని కోరుకుంటున్నానన్నారు. మూడు నెలలకు ముందు నిర్వహించిన జాబ్ మేళాలో దాదాపు వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు దక్కాయన్నారు. ఇప్పుడు 2500 మందికి ఉద్యోగాలు దక్కాయన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా చేసే సామాజిక సేవలో భాగంగా నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నది ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆశయమన్నారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి ఎంపీ, ఎమ్మెల్యే దొరకడం అదృష్టమన్నారు. ఇంతపెద్ద ఈవెంట్‌ను అంతా తానై నడిపించిన అర్జున్‌రెడ్డికి, నీలిమాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ జిల్లావాసులకు ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో వేమిరెడ్డి దంపతులు కృషి చేస్తున్నారని వివరించారు. అనంతరం వివిధ కంపెనీలకు ఉద్యోగాలకు ఎంపికైనవారికి వేమిరెడ్డి దంపతుల చేతులమీదుగా 800 మందికి ఆఫర్ లెటర్స్ అందించారు.

# రియాజ్ అహ్మద్ సేవలు స్ఫూర్తి దాయకం

## - ఎమ్మెల్సీ పరుచూరు అశోక్ బాబు



- ఏపీ పీఆర్ డిప్లొమో ఇంజనీర్ల సంఘం గౌరవాధ్యక్షులుగా షేక్ రియాజ్ అహ్మద్ ఏకగ్రీవ ఎంపిక
- డిప్లొమో ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి
- ఏపీ డీఈఏ రాష్ట్ర గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ వెల్లడి
- వరుసగా 3వ సారి ఎంపికపై అభినందనల వెల్లువ

గూడూరు, చైతన్యరథం : ఏపీ పీఆర్ డిప్లొమో ఇంజనీర్ల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా షేక్ రియాజ్ అహ్మద్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆదివారం తిరుపతి ఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్లొమో ఇంజనీర్ల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికలలో సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా గూడూరుకు చెందిన షేక్ రియాజ్ అహ్మద్‌ను మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర అధ్యక్షుడిగా కర్నూలుకు చెందిన కె రవీంద్ర, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాకుళానికి చెందిన మహంతి, ట్రెజరర్‌గా విజయవాడకు చెందిన వెంకటరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఎమ్మెల్సీ పరుచూరు అశోక్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్ రియాజ్ అహ్మద్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో పంచాయతీరాజ్ డిప్లొమో ఇంజనీర్ల సంఘ అధ్యక్షుడుగా ఉన్నప్పటి నుండి రాష్ట్ర ఉద్యోగ సంఘం జేఏసీలో వైస్ చైర్మన్ గా కూడా సేవలందించారన్నారు. అప్పటినుండి డిప్లొమో ఇంజనీర్ల సంఘానికి రాష్ట్ర ఉద్యోగ సంఘ జేఏసీ అండగా ఉంటోందన్నారు. ఇకపై కూడా డిమాండ్స్ సాధనకై పాటుపడతామన్నారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ డీఈఏ రాష్ట్ర గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ డిప్లొమో ఇంజనీర్ల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. మూడవసారి ఏకగ్రీవంగా ఎంపిక చేసినందుకు కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నూతన కార్యవర్గానికి రాష్ట్ర ముఖ్య అతిథులుగా పూర్వపు ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ శివారెడ్డి జనరల్ సెక్రెటరీ పురుషోత్తమ నాయుడు, వెస్ట్ కృష్ణ ఎన్జీవో అధ్యక్షులు విద్యాసాగర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా క్రికెట్ ట్రోఫీ ప్రారంభం





రాజంపేట (చైతన్యరథం) : ఊటుకూరు పంచాయతీలోని వెంకటరాజంపేటలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ముచ్చటగా మూడోసారి గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గీతాంజలి ప్రీమియర్ లీగ్ సీజన్ - 3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ముఖ్యతిథిగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ఊటుకూరు పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, వెంకట్రాజంపేట గ్రామ యువకులు , ప్రజలు క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు. ముందుగా మంకాలమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం క్రికెట్ సుగవాస బాలసుబ్రమణ్యం చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి, ట్రోఫీ ప్రారంభించారు. గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, కొండయ్య నాయుడు, నాగా సుధాకర్ రెడ్డి, సంజీవ నాయుడు, వెంకటేశ్వర్ నాయుడు, నరసింహనాయుడు, రమణయ్య నాయుడు, నాగేశ్వర్ నాయుడు, డాక్టర్ నవీన్ చంద్ర, వెంకట్రాజంపేట సుధాకర్, వరదయ్య , వెంకటస్వామి, ఎంఎల్ నారాయణ, కే ఎస్ నరసింహులు, నామ హరి ఎం.ఎల్, నరసయ్య, మలిశెట్టి సుబ్బరాయుడు, ఊటుకూరు సుధా, చంగల్ రాయుడు, వెంకట్ రాజంపేట యువకులు గ్రామ ప్రజల. టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్



పూతలపట్టు, (చైతన్యరథం) : తిరుమల శ్రీవారిని పూతలపట్టు శాసనసభ్యుడు మురళీమోహన్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, పూతలపట్టు నియోజకవర్గ నాయకులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొ మొక్కులు తీర్చుకున్నారు.
దర్శనానంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వెలుపలకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలియజేశారు. పూతలపట్టు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవసరమైన శక్తిని ప్రసాదించాలని ప్రార్థించినట్లు వెల్లడించారు.

# హైందవ శంఖారావానికి గూడూరు ఎమ్మెల్యే పాశింకు ఆహ్వానం



గూడూరు, చైతన్యరథం : స్థానిక శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్‌ని గూడూరు విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు హైందవ శంఖారావం కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. వచ్చే నెల 5వ తేదీన విజయవాడ గన్నవరం సమీపంలో జరిగే హైందవ శంఖారావం భారీ బహిరంగ సభకు రావాలని ఆహ్వానించారు. దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగించాలనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా హిందువులందరూ ఐక్యంగా ఒక భారీ బహిరంగ సభను నిర్వహించబోతున్నారు. దేశం స్వతంత్రాన్ని పొంది 77 సంవత్సరాలు పూర్తయిన హిందువులకు మాత్రం తమ దేవాలయాలు తాము నిర్వహించుకునే స్వతంత్రత ఇప్పటికీ రాలేదన్నారు. హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తం చేసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థను అప్పగిస్తూ వెంటనే చట్ట సవరణ చేయాలని విశ్వహిందూ పరిషత్ ఒక జాతియోధ్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు. హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి రక్షణ సమాజ సంరక్షణ కోసం జరుగుతున్న ఈ హైందవ శంఖారావానికి అందరూ మద్దతు పలకాలని కోరారు.

# ఉచిత సామూహిక వివాహాలు పేదలకు వరం

◆ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి స్పష్టీకరణ

◆సామూహిక వివాహాలకు హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి





కొత్తచెరువు (చైతన్యరథం): పేదలు తమ కుటుంబంలో వివాహాలు చేయాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని, ఉచిత సామూహిక వివాహాలు వారికి వరమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు మండలంలోని చెన్నకేశవపురంలో ఆదివారం నిర్వహించిన ఉచిత సామూహిక వివాహ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో 24 జంటలకు ఉచిత సామూహిక వివాహ మహోత్సవాన్ని సాయి కృష్ణ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నేటి సమాజంలో వివాహాలు చేయడం ప్రతి కుటుంబానికి ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అన్నారు. ప్రతి పేద కుటుంబం కూడా తమ బిడ్డలకు ఘనంగా వివాహాలు చేయాలని కోరుకొంటున్నారని అన్నారు. ఆ సంకల్పంతో ప్రతి ఆడ బిడ్డకు ఎంతో సాంప్రదాయపదంగా ఘనంగా వివాహాలు జరిపించి అత్తవారింటికి పంపించాలని తల్లిదండ్రులు భావిస్తున్నారు . ఇలాంటి తరుణంలో బిడ్డల తల్లిదండ్రులు ఖర్చుకు కూడా వెనకాడకుండా వివాహాలు జరిపించడం వల్ల నేడు ఎన్నో కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు రాకూడదనే ఉద్దేశ్యంతో సాయికృష్ణ దంపతులు ముందుకు వచ్చి సామూహిక వివాహాలను జరిపించాలని అనుకోవడం ఎంతో మంచి పరిణామం అన్నారు . అలాంటి వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు కలసి మెలసి ఉన్నప్పుడు అతి తక్కువ ఖర్చుతో వివాహాలు జరిపించేవారని నేడు అలాంటి పరిస్థితి లేదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఇలాంటి సామూహిక వివాహాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టీడీపీకి వలసల పర్వం

◆మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు స్పష్టీకరణ

◆టీడీపీలో వంద కుటుంబాల చేరిక



మడకశిర (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గం వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసల పర్వం మొదలైందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు . రొళ్ల మండలం దొడ్డెరి గ్రామంలో ఆదివారం వైసీపీ నుంచి దాదాపు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. రొళ్ల మండల నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ కుండుమల తిప్పేస్వామి సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ రోళ్ళ మండలం ఈ దొడ్డేరి గ్రామ అభివృద్ధికి మీరు ఏ రకంగా అయితే చిత్తశుద్ధితో ఆలోచిస్తున్నారనో అంతే చిత్తశుద్ధితో మీకు పనిచేసి పెడతామన్నారు . నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇల్లు ఇస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎటువంటి రాజకీయ అడ్డంకులు లేకుండా పని చేసేందుకే మేమున్నామని భరోసా ఇచ్చారు . దొడ్డెరి గ్రామ ప్రజలు టిడిపీలోకి రావడం మీ గ్రామాన్ని మీరు అభివృద్ధి చేసుకునేందుకు మంచి నిర్ణయం తీసుకున్నారని మీ కందరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు . ఏ నమ్మకం అయితే మా మీద పెట్టుకొని పార్టీలో చేరుతున్నారో కచ్చితంగా ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గతంలో ఉన్న దొడ్డేరి గ్రామం మాదిరిగా కాకుండా అన్ని విధాలుగా కచ్చితంగా అభివృద్ధి చేసి చూపెడతామన్నారు . గ్రామ ప్రజలు ఇచ్చిన ప్రతి అంశాన్ని కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు . రొళ్ల మండలం రత్నగిరి డ్యాం కొసం ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామిలతోపాటు ఇంజనీర్లతో కలిసి పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరిగింది అన్నారు . నియోజకవర్గంలోని ప్రజలకు ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు ఇవ్వడమే ధ్యేయమన్నారు . త్వరలో రంగనపల్లి గ్రామ సమీపంలో సబ్‌స్టేషన్‌కు భూమి పూజ చేస్తామన్నారు . శనివారం జరిగిన సాగునీటి అధ్యక్షులు ఎన్నికలలో మడకశిర నియోజకవర్గంలో 47 చెరువులకు సాగునీటి అధ్యక్షులుగా టిడిపి పార్టీనే దక్కించుకొందన్నారు. నియోజకవర్గంలో అర్హులకు పెన్షన్, .ఇల్లు తదితర పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు . ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దాసిరెడ్డి . మాజీ అనుప్రతి కమిటీ మెంబర్ గురుమూర్తి , మాజీ ఎమ్ పి పి కిష్టప్ప. క్లస్టర్ ఇంచార్జ్ భరత్ ' దొడ్డికి పంచాయతీ నాయకులు లక్ష్మీపతి, ఉమేష్, నరసప్ప, నాయకులు .కార్యకర్తలు పాల్గొన్నారు .



## టీడీపీ నేత చల్లా రాజన్న ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు (చైతన్యరథం): ప్రొద్దుటూరు నియోజకవర్గం టీడీపీ బీసీ నాయకుడు, శ్రీకృష్ణాలయ యాదవ సేవ కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రతి శనివారం, ప్రతినెల పౌర్ణమి రోజున అన్నదానం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఆదివారం పౌర్ణమి సందర్భంగా స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలోని పెద్దమ్మ తల్లి చిన్నమ్మ తల్లి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. సుమారు 300 మంది భక్తులకు అన్న ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ నెలలో ఐదు రోజులు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఆత్మ సంతృప్తిని కలిగిస్తుందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, నల్లం రవిశంకర్, సీతంపల్లి రమణ, బంగి శివ, యేసునాథరెడ్డి , జయచంద్ర , ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పాలనలోనే దివ్యాంగుల సంక్షేమం

◆టీడీపీ ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మొండిపోగుల ఎర్రిస్వామి స్పష్టీకరణ

◆ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

అనంతపురం (చైతన్యరథం): తెలుగుదేశం పాలనలోనే దివ్యాంగుల సంక్షేమం సాధ్యమని టీడీపీ ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మొండిపోగుల ఎర్రిస్వామి అన్నారు. అనంతపురం ఎన్‌జిఓ హోమ్‌లో ఆదివారం విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో 65వ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అవార్డు గ్రహీత విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొండి పోగుల ఎర్రిస్వామి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఎమ్మార్పీఎస్, వి హెచ్ పి ఎస్, అనుబంధ సంఘాలు బలోపేతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. మందకృష్ణ మాదిగ అనంతపురం జిల్లాలో మాదిగల ఆత్మీయ సదస్సుకు విచ్చేసినప్పుడు ఆయన తనకు ఎదురైన సంఘటన గురించి చెప్పారన్నారు. గత ఐదేళ్ల ప్రభుత్వ కాలంలో గత ప్రభుత్వాన్ని ఐదు నిమిషాలు అపాయింట్మెంట్ అడిగి మాదిగల సమస్యలను వివరిద్దామని కోరితే ఐదు నిమిషాల సమయాన్ని మాదిగల కోసం కేటాయించలేదని ఆయన తెలియజేసినప్పుడు చాలా బాధ వేసిందని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలను తూచా తప్పకుండా వికలాంగుల పింఛన్లను పెంచి ఇచ్చిన ప్రభుత్వం కూడా కూటమి ప్రభుత్వమని తెలియజేశారు . అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుప్రీంకోర్టులో మాదిగలకు రిజర్వేషన్ చేయాలని తీర్పును ఇవ్వడం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించడంతో మందకృష్ణ మాదిగ సారథ్యంలో మాదిగల కలలు సాకారం అవుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు సాకే జానిక రామయ్య, నగర అధ్యక్షులు నాగరాజు, నగర కార్యదర్శి శ్రీనివాసులు, కళా మండల అధ్యక్షులు పుల్లన్న, విద్యార్థి భాగం అధ్యక్షులు విజయ్ భాస్కర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకలకుంట రామాంజనేయులు , మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి, జయమ్మ, హుస్సేన్‌బీ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.





## వైవీయూ అధ్యాపకుడికి సన్మానం

కడప (చైతన్యరథం): రాయలసీమ మహాకవి సమ్మేళనంలో భాగంగా ఆదివారం అనంతపురం ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలలో 140 మంది కవులలో యోగి వేమన యూనివర్సిటీ లలితకళల విభాగం రంగస్థల కళల అధ్యాపకులు డా కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి కవితా గానం చేశారు. "వై సి వి రెడ్డి" జీవితం- సాహిత్యాన్ని గురించి "దర్పణం" అనే శీర్షికతో కవిత్వాన్ని ఆలపించారు. వేదిక మీద రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత బండి నారాయణస్వామి, తదితర సాహితీవేత్తలతో సన్మానం పొందారు. సన్మానం పొందడం పట్ల వైవీయూ వీసీ ఆచార్య కె కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య పి పద్మ, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ రెడ్డి, లలిత కళల విభాగ అధిపతి కోట మృత్యుం జయరావు అభినందించారు.


## ఘనంగా పొట్టిశ్రీరాములు వర్ధంతి

మైదుకూరు (చైతన్యరథం): పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మైదుకూరులో పొట్టిశ్రీరాములు చిత్రపటాన్ని ఊరేగించారు. మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో మార్కెట్ కూడలిలోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్దకు వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూరిశెట్టి ప్రసాద్ గుప్తా మాట్లాడుతూ తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పొట్టిశ్రీరాములు అన్నారు. పొట్టిశ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా ఏపీ ప్రభుత్వం ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు.

# జమిలి ఎన్నికల బిల్లుపై కేంద్రం పునరాలోచన?

న్యూఢిల్లీ: ఒకే దేశం-ఒకే ఎన్నికకు సంబంధించిన బిల్లుపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. వాస్తవానికి, సోమవారం పార్లమెంట్‌లో బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ క్రమంలో రాజ్యాంగం (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల (సవరణ) బిల్లులను సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు జాబితా సిద్ధం చేసింది. తాజాగా సవరించిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో సోమవారం నాటి ఎజెండాలో ఈ రెండు బిల్లులను తొలగించింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20న ముగియనున్నాయి. గురువారం కేబినెట్ రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు- 2024, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాలు (సవరణ బిల్లు), 2024కి ఆమోద ముద్ర వేసింది.

ఆ తర్వాత శుక్రవారం సాయంత్రం బిల్లులకు సంబంధించిన ప్రతులను సభ్యులకు పంపిణీ పూర్తయ్యింది. ఈక్రమంలో కేంద్రం బిల్లులను ప్రవేశపెడుతుందా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో కొత్తగా 82ఎ



అధికరణను చేర్చాల్సి ఉంది. పార్లమెంట్ పదవీకాలంలో మార్పు కోసం 83 అధికరణ, అసెంబ్లీ పదవీకాలం సవరణ కోసం 327 అధికరణను సవరించాల్సి ఉంటుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని అత్యున్నత స్థాయి కమిటీ సిఫారసుల మేరకు రాజ్యాంగ (129వ సవరణ) బిల్లును కేంద్రం రూపొందించిన విషయం తెలిసిందే.

ముసాయిదా బిల్లుల ప్రకారం సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌సభ మొదటి సమావేశానికి రాష్ట్రపతి నోటిఫై చేసిన తేదీ నుంచి ఏకకాల ఎన్నికలు అమలులోకి వస్తాయి.

రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం.. ఈ నియమిత తేదీ తర్వాత ఎన్నికైన అన్ని రాష్ట్రాల అసెంబ్లీల పదవీ కాలాలు, లోక్‌సభ పూర్తికాల వ్యవధితో పాటు ముగిసేలా తగ్గిస్తారు. తద్వారా ఏకకాల ఎన్నికలకు మార్గం సుగమమవుతుంది. 2024 లోక్‌సభకు సంబంధించి మొదటి సమావేశం ముగిసినందున.. తదుపరి లోక్‌సభ ఎన్నికలు 2029లో జరుగుతాయి. ఆ లోక్‌సభ తొలి సమావేశంలో రాష్ట్రపతి నోటిఫై చేస్తే.. ఆ లోక్‌సభ పూర్తి పదవీకాలం ఉంటే 2034లో తొలి విడత జమిలి ఎన్నికలు జరుగుతాయి. బిల్లు ప్రకారం అసెంబ్లీలకు ఉన్న నిబంధనలు కేంద్ర పాలిత ప్రాంతాలైన ఢిల్లీ, జమ్మూ కశ్మీర్, పుదుచ్చేరికి వర్తిస్తాయి. కొత్త జమిలి ఎన్నికల బిల్లు ప్రకారం నిర్దేశిత కాలపరిమితి కన్నా ముందే పార్లమెంట్, రాష్ట్ర, యూటీల అసెంబ్లీలు రద్దయితే, ఆయా అసెంబ్లీలకు, పార్లమెంట్‌కు మిగిలి ఉన్న కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు జరుగుతాయి.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం

## ఆప్ తుది జాబితా విడుదల

◆న్యూఢిల్లీ నుంచి అరవింద్ కేజ్రీవాల్ పోటీ



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం ఆదివారం నాలుగో జాబితాను విడుదల చేసింది. తుది జాబితాలో 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి అలాగే కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేయనున్నారు. గ్రేటర్ కైలాష్ నుంచి మంత్రి సౌరభ్ భరద్వాజ్, బాబర్‌పూర్ నుంచి గోపాల్‌రాయ్ బరిలోకి దిగుతున్నారు. శకుర్ బస్తీ నుంచి సత్యేంద్ర కుమార్ జైన్, రాజిందర్‌నగర్ నుంచి దుర్గేష్ పాఠక్ పోటీ చేయనున్నారు.

ఇదిలావుండగా తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. తమ పార్టీ పూర్తి విశ్వాసంతో, సన్నాహాలతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.

మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ప్రజాకోర్టు' తీర్పు తర్వాత మాత్రమే తిరిగి ఆ పదవి చేపడతానని అన్నారు. అలాగే కాంగ్రెస్‌తో ముందస్తు ఎన్నికల పొత్తుకు అవకాశం లేదని తేల్చి చెప్పారు. సొంత బలంతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

## జమిలి ఎన్నికలు కొత్తేమీ కాదు..

◆ 1952లో అన్ని ఎన్నికలు ఒకేసారి జరిగాయి

◆ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ

న్యూఢిల్లీ: జమిలి ఎన్నికలు కొత్తేమీ కాదని, 1952లో అన్ని ఎన్నికలు ఒకేసారి జరిగాయని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. 'జమిలి ఎన్నికల'ను ప్రతిపక్షాలు వ్యతిరేకించడంపై అమిత్ షా స్పందించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ కొత్తగా వచ్చింది కాదని.. గతంలో కూడా భారత్‌లో ఈ విధానాన్ని అనుసరించామని పేర్కొన్నారు. దేశంలో మూడు సార్లు జమిలి ఎన్నికలు నిర్వహించామన్నారు. 1952లో అన్ని ఎన్నికలు ఒకేసారి జరిగాయని గుర్తు చేశారు.

"కేరళలోని సీపీఐ(ఎం) ప్రభుత్వాన్ని మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విచ్ఛిన్నం చేసిన తర్వాత ఈ విధానం మరుగున పడింది. 1971లో ఇందిరాగాంధీ హయాంలో కేవలం ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశంతో లోక్‌సభ గడువు ముగియకముందే రద్దు చేశారు. నాటి నుంచి దేశంలో ఎన్నికలు వేర్వేరుగా నిర్వహిస్తున్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ విధానంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అసంబద్ధమైనవి" అని షా పేర్కొన్నారు.

జమిలి ఎన్నికల వల్ల దేశానికి లాభమే తప్ప నష్టం వాటిల్లదని హెూం మంత్రి అన్నారు. దేశంలో తరచూ ఎన్నికల నిర్వహణతో



భారీగా ఖర్చుతో పాటు సమయం కూడా వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రజాధనం, సమయం ఆదా అవుతాయన్నారు. ఏదైనా ప్రభుత్వం మధ్యలో కూలిపోతే ఆయా అసెంబ్లీలు/లోక్‌సభకు మాత్రమే అయిదేళ్లలో మిగిలి ఉన్న కాలం కోసమే మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారన్నారు. ఆ గడువు ముగిసిన తర్వాత అన్ని శాసనసభలు, లోక్‌సభతో పాటే జమిలి ఎన్నికలు జరుగుతాయన్నారు.

కాగా "వన్ నేషన్ వన్ ఎలక్షన్" బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన కొన్ని గంటల తర్వాత అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## ఈవీఎంలను తప్పుపట్టడం సరికాదు

◆కాంగ్రెస్‌కు జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా చురకలు



న్యూఢిల్లీ: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లపై కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేస్తున్న వేళ మిత్రపక్షం నుంచే తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అభ్యంతరాలు వ్యక్తం చేయడాన్ని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తప్పుపట్టారు. గెలిచినప్పుడు ఒకవిధంగా ఓడినప్పుడు వాటిని నిందించడం సరికాదన్నారు. ఓటింగ్ విధానంపై విశ్వాసం లేనప్పుడు ఎన్నికల్లో పోటీ వేయవద్దని ఘాటు వ్యాఖ్యలు చేసిన ఆయన.. ఫలితం ఏదైనా అంగీకరించాలన్నారు.

"ఈవీఎంలతో ఏదైనా సమస్య ఉంటే వాటిపై పోరాటం చేయాలి. అవే ఈవీఎంల సాయంతో 100 మంది సభ్యులు పార్లమెంటులో అడుగు పెట్టినప్పుడు, పార్టీ విజయం సాధించినప్పుడు సంబరాలు చేసుకుంటారు. కొన్ని నెలల తర్వాత మాట మార్చి.. మేం ఆశించిన విధంగా ఫలితాలు రాలేదని ఈవీఎంలపై విమర్శలు గుప్పించడం సరికాదు" అని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాంగ్రెస్ తీరుపై పరోక్షంగా మండిపడ్డారు.

ఫలితాలకు ఈవీఎంలతో సంబంధం లేదన్న ఒమర్ ఓటమికి సాకుగా వాటిని చూపించకూడదన్నారు. ఓటర్లు ఒక్కసారి ఒక్కో వ్యక్తిని ఎన్నుకుంటారని అన్నారు. గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తాను ఓటమి చెందినప్పటికీ.. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడం ఇందుకు ఓ ఉదాహరణ అని చెప్పారు. తాను పక్షపాత ధోరణితో కాకుండా నియమాలను అనుసరించి మాట్లాడతానని, సెంట్రల్ విస్టా వంటి ప్రాజెక్టులకు మద్దతిచ్చానని అన్నారు. కొత్త భవనం నిర్మాణం అనేది అద్భుతమైన ఆలోచన అని పేర్కొన్నారు.

హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో పరాజయం పాలైన కాంగ్రెస్ పార్టీ ఈవీఎంలు, ఎన్నికల ఫలితాలపై అనుమానాలు వ్యక్తం చేయడం మొదలుపెట్టింది. వాటి స్థానంలో బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తోంది. ఈ వాదనపై విపక్ష కూటమిలో కీలక పార్టీ నుంచే వ్యతిరేకత రావడం కాంగ్రెస్‌కు ప్రతికూల అంశమే అని చెప్పవచ్చు. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్‌లో మిత్రపక్షంగా ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్ అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం. జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో మొత్తం 30 స్థానాలకు ఎన్సీ 42చోట్ల విజయం సాధించగా.. కాంగ్రెస్ కేవలం ఆరు సీట్లకే పరిమితమైంది.

కేరళలో బస్సును ఢీకొట్టిన కారు

## నవ దంపతులు సహా నలుగురు మృతి

తిరువనంతపురం: కేరళలో తీవ్ర విషాదం నెలకొంది. పెళ్లయిన 15 రోజులకే రోడ్డు ప్రమాదంలో నవ వధూవరులు దుర్మరణం పాలయ్యారు. శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప భక్తుల బస్సును కారు ఢీకొట్టడంతో నవ దంపతులు సహా నలుగురు ప్రాణాలు కోల్పోయారు.

కేరళలోని పథానంతిట్టకు చెందిన అను, నిఖిల్‌కు 15 రోజుల కిందట వివాహమైంది. పెళ్లి తర్వాత హనీమూన్‌కు మలేసియాకు వెళ్లి ఆదివారం తిరిగి కేరళకు వచ్చారు. ఈ క్రమంలో తిరువనంతపురంలో కొత్త దంపతులను రిసీవ్ చేసుకోవడానికి నిఖిల్ తండ్రి మథాయ్ ఈపన్, అను తండ్రి జార్జ్ బిజులు వెళ్లారు. వారంతా కారులో బయల్దేరి సొంతూరికి వెళ్తుండగా ఆదివారం తెల్లవారుజాము 4.05 గంటల ప్రాంతంలో పనలూరు-మువట్టుపుజ రహదారిపై పథానంతిట్ట జిల్లా మురింజకల్ వద్ద ప్రమాదం జరిగింది. తెలంగాణకు చెందిన అయ్యప్ప భక్తులు వెళ్తున్న బస్సును ఈ కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో నిఖిల్, జార్జ్ బిజు, ఈపన్ అక్కడికక్కడే దుర్మరణం చెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అను మృతి చెందింది.

ఈ ఘటనలో బస్సు డ్రైవర్ సహా పలువురు అయ్యప్ప భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జవ్వడంతో హైడ్రాలిక్ సాయంతో మృతదేహాలను బయటకు తీశారు. కారు డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

## నక్సలైట్లు లొంగిపోవాలి

◆ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సూచన

జగ్దల్‌పూర్: నక్సలైట్లు ఆయుధాలు వీడి.. లొంగిపోవాలని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని జగ్దల్‌పూర్‌లో ఆదివారం జరిగిన 'బస్తర్ ఒలింపిక్స్' ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "లొంగిపోవాలనుకొనే నక్సలైట్లను మేం స్వాగతిస్తున్నాం. ఆయుధాలు వీడండి.. లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరండి. మీ పునరావాసం బాధ్యత మాది. బస్తర్‌లో నక్సలిజం అంతమైతే.. ఇక్కడి ప్రకృతి అందాలను వీక్షించేందుకు కశ్మీర్ కన్నా ఎక్కువ మంది పర్యాటకులు వస్తారు. 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టు రహితంగా మారుస్తాం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

